


# ఓసీడీ తగ్గేదెలా..?

మా అబ్బాయి వయసు 24. ఇంజనీరింగ్ చదువుతున్నప్పటి నుండి అబ్సెసివ్ కంపల్సివ్ డిసార్డర్ (ఓసీడీ)తో బాధపడుతున్నాడు. దాదాపుగా 4సం.ల నుండి సైకియాట్రిస్ట్ దగ్గర మందులు వాడుతున్నాం. పరవాలేదు, కాని పూర్తిగా తగ్గడం లేదు. అందుకే ఒక హోమియో వైద్యుణ్ని సంప్రదించాం. అయితే ఆ మెడిసిన్ వాడిన 15 రోజులకి సమస్య తీవ్రమైపోయింది. డాక్టర్‌ని అడగగా ఆ విధంగా మొదట్లో ఎక్కువ తక్కువలు ఉంటాయి అన్నారు. మా అబ్బాయికి హోమియో పడకపోవచ్చునంటారా? ఈ సమస్యకు హోమియోలో మార్గం ఉందా?

– మరియారాబర్ట్, హైదరాబాద్

మీ అబ్బాయికి మానసిక సమస్య ఆరేడు సం.లుగా ఉంది. చాలాకాలంగా వివిధరకాల మందులు వాటం వలన బాగా అణచబడి ఉంటుంది. కాన్‌స్టిట్యూషనల్ పద్ధతిలో హోమియో మెడిసిన్ ఇచ్చినప్పుడు, అణచబడ్డ లక్షణాలు కొన్ని బయటకు కనిపించవచ్చు. హోమియో మెడిసిన్ ఇచ్చిన అందరిలోనూ అలా ఉండదు. ముందుగా లక్షణాలు ఎక్కువ కావడం అనేది వారు అంతకు ముందు వాడిన మందులను బట్టి కూడా ఉంటుంది. ఇంకో ముఖ్యమైన విషయం అప్పటివరకు వాడుతున్న ఇంగ్లిష్ మందు... హోమియో వాడటం మొదలు పెట్టగానే మానకూడదు. సమస్య తగ్గుదలను బట్టి మెల్లగా తగ్గించాలి. హోమియో మందులు పడటం, పడకపోవడం అంటూ ఉండదు. అన్ని వయసుల వారు వాడవచ్చు. మీ అబ్బాయికి హోమియో మందులతో పాటు కౌన్సెలింగ్ అవసరం. మీరు నిర్భయంగా హోమియో మందులు వాడండి.

నాకు కొంతకాలంగా పంటినొప్పి ఉంది. దీని కోసం ఒక లేపనం వాడుతున్నాను. ఇంతకు ముందు బాగా తగ్గేది కాని ఈ మధ్య నొప్పి తగ్గడం లేదు. పంటినొప్పి త్వరగా తగ్గడానికి హోమియో మందు సూచించండి.

– లక్ష్మి, కర్నూలు.

నొప్పి రావడానికి గల కారణాన్ని కనిపెట్టి, హోమియో మందును వాడినట్లైతే శాశ్వతంగా తగ్గిపోతుంది. తీవ్రమైన నొప్పు నుండి తాత్కాలిక ఉపశమనానికి ప్లాంటాగో మదర్ టించర్‌లో పత్తి (కాటన్)ని ముంచి నొప్పి ఉన్నచోట చిగురుపై అదిమిపెట్టాలి.

నా వయసు 40సం.లు. కొంతకాలంగా చాలా గాభరాగా అనిపించడం, అకస్మాత్తుగా కొన్ని సెకండ్లు గుండె ఆగినట్లుగా అనిపించి, మళ్లీ వెంటనే ఒక్కసారిగా మొదలై వేగంగా కొట్టుకుంటుంది. అన్ని రకాల టెస్టులు చేయించాను. అన్నీ బాగానే ఉన్నాయి, నీకు సైకలాజికల్ ప్రాబ్లమ్ ఉంది అంటున్నారు. నా సమస్యకు హోమియోలో మందు సూచించండి.

– ఎస్.కె మొర్లవార్, బలార్ష.

సాధారణంగా ఇటువంటి లక్షణాలు... మానసిక ఆందోళన, ఒత్తిడి, భయం, వంటి సమస్యల తరువాత మొదలౌతాయి. వీటిని హోమియో ద్వారా పరిష్కరించవచ్చును. తాత్కాలిక ఉపశమనానికి డిజిటాలిస్ 200 పొటెన్సీలో అవసరాన్ని బట్టి ఒక డోసు వేసుకోండి. త్వరగా నిపుణులైన హోమియో వైద్యుణ్ని సంప్రదించండి.

నా వయసు 30 సం.లు. మెన్సెస్ సమయంలో బ్లీడింగ్ ఎక్కువగా ఉండటం వలన నీరసపడ్డాను. మూత్రం ఆగి ఆగి వస్తుంది. టెస్ట్ చేయిస్తే ఫాస్ఫేట్‌లు, అల్బుమిన్ పోతున్నాయని మందులు ఇచ్చారు. కాని సమస్యలో మార్పులేదు. హోమియోలో పరిష్కారం ఉందా?

– తులసీలత, తాడేపల్లిగూడెం

మీరు ముందుగా ''థెలాస్పి బర్సా పెస్టోరిస్ 200'' పొటెన్సీ రోజుకు రెండు పూటలా వాడండి. దీనివలన రక్తస్రావం తగ్గడం, మూత్రంలో ఫాస్ఫేట్‌లు ప్రోటీన్లు నష్టపోవడం ఆగుతుంది. యూరిన్ రావడం సాధారణం అవుతుంది. కాని ఉపశమనం శాశ్వతంగా ఉండదు. పరిష్కారం కోసం హోమియో వైద్యుని సంప్రదించండి.



డాక్టర్ రాజశేఖర్, ష్యూర్‌కేర్ హోమియోపతి